# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

సోమవారం 4 డిసెంబర్ 2023 | MONDAY, DECEMBER 4, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12




గెలిచిన అనంతరం రుద్రారం గీతం యూనివర్సిటీలో విజయ సంకేతం చూపుతున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి (బీఆర్ఎస్)



హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందిన పొన్నం ప్రభాకర్ (కాంగ్రెస్)

7 3



మెదక్ కాంగ్రెస్



నారాయణఖేడ్ కాంగ్రెస్



అందోల్ కాంగ్రెస్



గజ్వేల్ బీఆర్ఎస్

## సీఎం కేసీఆర్ హ్యాట్రిక్

- సిద్దిపేట నుంచి హరీశ్‌రావు వరుసగా ఏడోసారి గెలుపు
- పటాన్‌చెరు నుంచి గూడెం మహిపాల్‌రెడ్డికి హ్యాట్రిక్
- తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన కొత్త ప్రభాకర్‌రెడ్డి
- వొడితెల సతీశ్‌కుమార్‌కు హ్యాట్రిక్ మిస్
- వరుసగా రెండోసారి జహీరాబాద్ నుంచి మాణిక్‌రావు విజయం



సిద్దిపేట బీఆర్ఎస్



పటాన్‌చెరు బీఆర్ఎస్



నర్సాపూర్ బీఆర్ఎస్



దుబ్బాక బీఆర్ఎస్

ఉమ్మడి మెదక్‌లో మూడుచోట్ల కాంగ్రెస్ పార్టీ గెలుపు

# 10

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏడుచోట్ల బీఆర్ఎస్ విజయం



జహీరాబాద్ బీఆర్ఎస్



సంగారెడ్డి బీఆర్ఎస్

# మెతుకుసీమ గులాబీ కోట

రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిలాల్లో బీఆర్ఎస్ విజయదుందుభి మోగించింది. జిల్లాలో బీఆర్ఎస్ తన పట్టును నిలుపుకొంది. ప్రతి రౌండ్‌లోనూ గులాబీ జోరు కనిపించింది. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, నర్సాపూర్, సంగారెడ్డి, జహీరాబాద్, పటాన్‌చెరు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఆందోల్, నారాయణఖేడ్, మెదక్ స్థానాల్లో కాంగ్రెస్ గెలుపొందింది. సిద్దిపేట జిల్లా పరిధిలోని హుస్నాబాద్ స్థానం కాంగ్రెస్ గెలుచుకోగా, జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ విజయం సాధించింది. జిల్లాలో కారు స్పీడ్‌కు కాంగ్రెస్, బీజేపీలు తట్టుకోలేక పోయాయి. గజ్వేల్ శాసనసభ స్థానం నుంచి పోటీచేసిన బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టారు.సిద్దిపేట నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏడోసారి బరిలోకి దిగిన మంత్రి హరీశ్‌రావు భారీ మెజార్టీతో విజయం సాధించారు. దుబ్బాక నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించారు. దుబ్బాక దుమ్ములేచేలా ఇక్కడి ప్రజలు కొత్త ప్రభాకర్‌రెడ్డిని 53, 513 ఓట్ల మెజార్టీ కట్టబెట్టారు. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

-సిద్దిపేట (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ సంగారెడ్డి/ మెదక్, డిసెంబర్ 3

సీఎం కేసీఆర్‌కు 45,031 ఓట్ల మెజార్టీ

సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావుకు 82,156 మెజార్టీ

దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డికి 53,513 ఓట్ల భారీ మెజార్టీ..

మధ్యపేజీల్లో..

హత్నూర: దౌల్తాబాద్‌లో డా.బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



## బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్

- పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్న నాయకులు, కార్యకర్తలు
- జైకేసీఆర్.. జైజై కేసీఆర్ అంటూ నినాదాలు

- నియోజకవర్గ కేంద్రాల్లో స్వీట్లు పంపిణీ
- ఆనందం వ్యక్తం చేసిన ప్రజాప్రతినిధులు

శాసనసభ ఎన్నికల ఫలితాలు గులాబీ శ్రేణుల్లో జోష్‌ను నింపాయి. మెతుకు సీమలో గులాబీ గుబాళించింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో పది స్థానాలకు ఏడు స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందారు. దీంతో సంబురాలు అంబరాన్నంటాయి. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, నర్సాపూర్, సంగారెడ్డి, జహీరాబాద్, పటాన్‌చెరు నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు.స్వీట్లు పంపిణీ చేసి ఆనందం పంచుకున్నారు. దీంతో ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపించింది.

- సిద్దిపేట, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

విజయ సంకేతం చూపుతున్న నర్సాపూర్ నుంచి గెలుపొందిన సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

